తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి



## మార్కండేయ గుడి ఆవరణలో అన్నదానం



**రాజపేట సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** రాజపేట మండల కేంద్రంలో మార్కండేయ గుడి ఆవరణలో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## 14 రోజుల ఉండి ఆదాయం 90.33 లక్షలు



**యాదగిరిగుట్ట సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** శ్రీ యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారి 14 రోజుల హుండి ఆదాయం మంగళవారం లెక్కించారు. నగదు -90,33,396-00 లు, మిశ్రమ బంగారము 0-105-000 గ్రాములు, మిశ్రమ వెండి కిలో 02-300-000 గ్రాములు. విదేశీ రూపాయలు : అమెరికా - 616 డాలర్లుయూఏఈ - 10 దిరామ్స్ ఆస్ట్రేలియా -250 డాలర్స్ ఇంగ్లాండ్ -10 పౌండ్స్ యూరో -5కెనడా -50 డాలర్స్ ఒమాన్ -600 బైసా వచ్చినట్లు ఆలయ అధికారులు వివరించారు.

## కాంగ్రెస్ దిక్కులేని పార్టీ అయింది

**ఎంగ్రకిచ్చులు ఎంతో కాంగ్రెస్ నాయకులు అంత**
**తెలంగాణ మినహా దేశంలో అన్ని రాష్ట్రాలు చీకటిమయం**
**రాజగోపాల్‌రెడ్డి గెలిస్తే వ్యవసాయ మోటార్‌కు మీటర్ తప్పదు**
**ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మర్చిన మోదీ**
**దేశాన్ని మోదీ నుండి విముక్తి చేసేది కెసిఆర్**
**కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి జగదీష్‌రెడ్డి**



**మునుగోడు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**
కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో దిక్కు లేని పార్టీగా మిగిలిందని తెలంగాణ రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతక ండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బాలాజి కాటన్ మిల్లులో ఏర్పాటు చేసిన టిఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంగ్రకిచ్చులు లాగా వ్యవహరిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే 24 గంటల ఉయిత విద్యుత్ సరఫరా అవుతుందతని, దేశంలోని మిగతా రాష్ట్రాల్లో ఆరు గంటల విద్యుత్ అందుతుందని, అది కూడా డబ్బులు చెల్లిస్తేనే ఇస్తున్నారన్నారు. డబ్బులు చెల్లించని రైతులకు వెంటనే విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వృద్దులకు రూ. 2 వేల పెన్షన్ అందుతుందని, మిగతా రాష్ట్రాల్లో పెన్షన్ రూ. 600 మాత్రమే ఇస్తున్నాయన్నారు. మోదీని గెలిపిస్తే నల్లధనాన్ని వెలికితీసి ప్రతి ఒక్కరి ఖాతాల్లో రూ. 15 లక్షలు జమ చేస్తానని చెప్పి నేటికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. దేశంలో నియంత, అవినీతి పాలన అందిస్తున్న నరేంద్ర మోదీ నుండి ప్రజలను విముక్తి చేయడం కెసిఆర్‌కే సాధ్యమన్నారు. దేశ రాజకీయాల్లో కెసిఆర్ అడుగు పెడితే అన్ని ప్రాంతాలు అభివృద్ధిమయంగా మారుతాయన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గెలిస్తే ఈ ప్రాంతంలోని ప్రతి వ్యవసాయ మోటార్‌కు మీటర్ వస్తుందన్నారు. 60 ఏళ్ల పాలనలో రెండు లక్షల మంది ఫ్లోరైడ్ బారిన పడ్డారని, ఈ సారి కూడా ఇస్తే మరో లక్ష మంది కాళ్లు, చేతులు వంకర, అంగవైకల్యం పొందుతారన్నారు. మోదీ అధికారంలోకి రాక ముందు సిలిండర్ ధర రూ. 380 ఉంటే ఇప్పుడు రూ. 1105 అయిందని, పెట్రోల్, డీజిల్ ధర రెట్టింపు అయిందన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్, ఎంపిపి కర్నాటి స్వామియాదవ్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండ పురుషోత్తంరెడ్డి, మాజీ జడ్పీటీసి జాజుల అంజయ్యగౌడ్, ఎంపిటిసిలు బొడ్డుశ్రావణి నాగరాజుగౌడ్, ఈద నిర్మల శరత్‌బాబు, గుర్రం సత్యం, పగిళ్ల సతీష్, గురు, మంజు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి హరీష్‌రావుకు ప్రభుత్వ విప్ కృతజ్ఞతలు



**మోటకొండూర్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల పాటు ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునితామహేందర్‌రెడ్డి, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావును మంగళవారం హైదరాబాద్ అసెంబ్లీ ఆవరణలో కలిసి ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. అతి త్వరలో స్పందించడంతో పాటు అదనపు హెచ్ఆర్ ఇద్దరు స్టాఫ్ నర్సులు జాతీయ ఆరోగ్య మిషన్ కింద మరో ఇద్దరి నియామకానికి ఉత్తర్వులు విడుదల చేయడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు.

## కులం పేరుతో దూషించిన ఎస్సైను విధుల్లో నుండి తొలగించాలి - ఎమ్మెల్యే

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**
ఖమ్మం జిల్లా నేలకొండపల్లి ఎస్స కాలనీలో దళితులను కించపరిచేలా మాట్లాడిన ఎస్సై స్రవంతి రెడ్డి వ్యాఖ్యలను నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య తీవ్రంగా ఖండించారు.ఒక బాధ్యతగల స్థాయిలో ఉండి శాంతి భద్రతలను కాపాడాల్సిన వ్యక్తులే ఇలా వ్యవహరించడంపై ఆయన మండిపడ్డారు.ఇలా ఒక్కరి నోటిదురుసు వల్ల మొత్తం వ్యవస్థకే చెడ్డ పేరు వస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇలాంటి చర్యల వల్ల పోలీసులపై జనాలకు నమ్మకం సన్నగిల్లే అవకాశాలున్నాయని ఆయన వాపోయారు.బాధ్యతారహితంగా మాట్లాడిన ఎస్సై స్రవంతి రెడ్డిని వెంటనే విధుల్లో నుండి బహిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

## బిజెపితోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది

**బూడిద బిక్షమయ్య గౌడ్**

**ఆలేరు టౌన్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:** బిజెపితోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని బీజేపీ రాష్ట్ర నాయకులు ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ అన్నారు. మంగళవారనీ బిక్షమయ్యగౌడ్ నివాసంలో బహదూర్ పేట మాజి సర్పంచ్ జంపాల దశరథ, బీజేపీ పట్టణ ఉపాధ్యక్షులు వట్టిపల్లి సిద్ధిమల్లయ్య, అధ్యర్యంలో పట్టణానికి చెందిన మాజీ వార్డు మెంబర్ మోతె వెంకటేష్, బేడ బుడగ జంగాల సంఘం నాయకులు భారీ ఎత్తున మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్యగౌడ్ సమక్షంలో బీజేపీ పార్టీ లోకి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ మాటలు కోటలు దాటతున్నాయి తప్ప చేతలు గడప దాటడం లేదని ఎద్దేవా చేశారు. లిక్కర్ స్కాం లో తన కూతుర్ని రక్షించుకునేందుకు ప్రజలను తప్పుదోపటిస్తున్నారని అయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలోనాయకులు దయ్యాల సంపత్, రాయపురం శ్రీనివాస్, బేడ బుడిగ జంగాల సంఘం నాయకులు మోతే మల్లయ్య, మోతే తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## గరిడేపల్లి మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**గరిడేపల్లి సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**
మండలంలోని వెలిదండ, కీతవారిగూడెం గ్రామాలలో జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్ మంగళవారం అకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెలిదండ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమి క పాఠశాలలను ఆయన పరిశీలించారు. పాఠశాలలోని విద్యార్థుల సంఖ్య, ఉపాధ్యా యుల హాజరు రికార్డులతో స హా ఆయన పరిశీలించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. దీంతోపాటు ఉల్లిగడ్డలను, ఉపాధి హామీ పనులను ఆయన తనిఖీ చేశారు. గ్రామపంచాయితీ కార్యాలయానికి వెళ్లి పంచాయితీ కార్యదర్శిని పనుల వివరాలను, మాస్టర్ రికార్డుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. రోజు ఎంత మందికి పనులు కలి ్పస్తున్నారని, ఎంత మంది హాజరవుతున్నారని, ఏమేం పనులు చేపట్టారని విషయాలపై ఆయన ఆరా తీశారు. ఉపాధి రికార్డులు సక్రమంగా లేకపోవడంతో ఆయన రికార్డులను మెయిన్‌టెన్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కీతవారిగూడెం గ్రామంలోని అంగన్వాడి పాఠశాలను సందర్శించి పిల్లల నమోదు సంఖ్యను, అంగన్వాడి పరిస్థితి పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కార్తీక్, ఎంపిడివో వనజ, అంగన్వాడి సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మితోపాటు పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే చర్యలు తప్పవు



**సూర్యాపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**
వాహనదారులు ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే చర్యలు తప్పవని పట్టణ ట్రాఫిక్ ఎస్సై నరేష్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని పోస్ట్ ఆఫీస్, ఎస్. బి .ఐ బ్యాంక్ ఆవరణలో నో పార్కింగ్, ఫుట్ పాత్ పై నిలిపినటువంటి ద్విచక్ర వాహనాలను ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సి. హెచ్ నరేష్ ఆధ్వర్యంలో స్టేషన్ కి తరలించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ రోడ్లపై, ఫుట్ పాత్ పై ,నో పార్కింగ్ ప్రదేశాలలో ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలను నిలపరాదని తెలిపారు. ప్రజలకు, పాదచారులకు ప్రయాణిస్తున్న వాహనాలకు ఇబ్బంది కలిగించరాదని అలా పార్కింగ్ చేసిన వాహనాల ను స్టేషన్‌కి తరలించి జరిమానాల విధించబడతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది వెంకట్ రెడ్డి . శ్రీ కాంత్ . రవీందర్ ,నరేష్ రెడ్డి తదితులున్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**బీబీనగర్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**
మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన కే. కనకరాజు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి నీమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ముందస్తు వైద్య ఖర్చుల కోసం నిమిత్తం బువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి సహకారంతో సిఎం సహాయ నిధి నుండి మంజూరు అయిన 125000/- లక్ష ఇరవై ఐదువేల ఎల్‌ఓసి చెక్కు ను బాధితుని కుటుంబ సభ్యులకు మంగళవారం ఎంఎల్ఎ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ బీబీనగర్ మండలం ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి ,టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ గౌడ్ ,బువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీర అయిలయ్య , మాజీ ఎంపీటీసీ కడెం చంద్రశేఖర్ , ఎస్ఎంసి చైర్మన్ కనకబోయిన రాజమల్లేష్ , టిఆర్ఎస్ పార్టీ బీబీనగర్ మండలం ప్రచార కార్యదర్శి పంజాల రమేష్ గౌడ్ , వార్డు సభ్యులు దేశం శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రేణుకా ఎల్లమ్మ దేవాలయం లో మహాలయ పక్షం పూజలు

**యాదగిరిగుట్ట సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**
యాదాద్రి బువనగిరి జిల్లా కాచారం ( కైలాస పురం) లో మంగళవారం రేణుకా ఎల్లమ్మ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షుడు అధ్యాత్మిక ధార్మిక జాతీయ అధ్యక్షులు వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో మహాలయ పక్షం ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నెల్లూరు కు చెందిన దేవీ ఉపాసకులు, తెలుగుదేశం పార్టీ నాయకురాలు రమాదేవి రేణుకా ఎల్లమ్మ దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈసందర్భంగా రమాదేవి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు పేరుమీద అర్చన చేయించి,మళ్ళీ సీఎం గా చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టాలని దేవాలయంలో ముడుపు కట్టి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో పెద్ద యెత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లోరైడ్ రహిత మునుగోడు నియోజకవర్గంగా మార్చిన ఘనత టిఆర్ఎస్‌దే: మంత్రి జగదీష్‌రెడ్డి

**మర్రిగూడ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



మునుగోడు నియోజకవర్గం అనాధిగా ఉన్న ఫ్లోరైడ్ ప్రాంతాన్ని ఫ్లోరైడ్ రహిత ప్రాంతంగా మార్చింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమేనని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతోనే మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకు దోహదం చేస్తాయని తెలంగాణ రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని భారత్ గార్డెన్స్‌లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందజేసిన రైతుబంధు, రైతుబీమా, కళ్యాణలక్ష్మి, మిషన్ భగీరథ, ఆసరా ఫించన్లు, విద్యుత్ సరఫరా తదితర పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. మునుగోడు నియోజకవర్గంలో మూడున్నర సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా కొనసాగి అభివృద్ధి విషయంలో రాజగోపాల్‌రెడ్డితో ఒరిగిందేమీ లేదన్నారు. రాజీనామా చేసినంత మాత్రాన ఒకే సంవత్సరంలో అభివృద్ధి చేస్తాననడం ఆయన విజ్ఞతను మునుగోడు ప్రజలు ఆలోచించాలని కోరారు. మునుగోడు నియోజకవర్గ ప్రజలు ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేస్తూ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్క మహిళ, వృద్దులు, యువత నడుం బిగించి అభ్యర్థి గెలుపు కోసం ఎల్లవేళలా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, సూర్యాపేట జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి, జడ్పీటీసి పాశం సురేందర్‌రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్, మండల పార్టీ అధ్యక్షుడు తోటకూరి శంకర్, చైర్మన్లు పందుల యాదయ్య, బాలం నర్సింహగౌడ్, దళితబంధు జిల్లా కమిటీ సభ్యులు లఫంగి నర్సింహ, కుంభం మాధవరెడ్డి, పందుల రాములుగౌడ్, నవీన్‌రెడ్డి, కట్కూరి వెంకటేష్, గంట కృష్ణ, బచ్చు రామకృష్ణ, కొలు కలపల్లి యాదయ్య, రాపోలు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## నూతన పార్లమెంట్ భవనానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలి

**- తెలంగాణ రాష్ట్ర ప్రబుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో తీర్మానం చేయడం హర్షణీయం**
**- మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు ఆశోద రవి ఆధ్వర్యంలో బీ.ఆర్. అంబేద్కర్, ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి జగదీశ్ రెడ్డిల ఫ్లెక్సీలకు పాలాభిషేకం**



**సూర్యాపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**
దేశంలోని రాజకీయ పార్టీలు మత కుల రాజకీయాలను ప్రోత్సహించడం మానుకొని నూతనంగా నిర్మించే పార్లమెంట్ భవనానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టేందుకు ముందుకు రావాలని మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేక వెంకన్న జిల్లా అధ్యక్షులు అశోద రవిలు అన్నారు. పార్లమెంట్ భవనానికి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో తీర్మానం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం స్థానిక రైతు బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద మాలమహానాడు జిల్లా అధ్యక్షులు అశోద రవి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి, సిఎం కెసిఆర్ మంత్రి జగదీష్ రెడ్డి ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి మాట్లాడారు. ఇటీవల తాము రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డిని కలసి పార్లమెంట్ భవనానికి బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలని కోరడంతో ఈ విషయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి అసెంబ్లీలో తీర్మానం చేసేలా చేయడం హర్షణీయమన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అంబేద్కర్ వంటి మహనీయుడి పేరు పార్లమెంట్ భవనానికి పెడతామంటే మాకెలాంటి అభ్యంతరం లేదనటం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. దేశంలోని రాజకీయ పార్టీలు మతాలు కులాలను ప్రోత్సహిస్తూ విభజనకు పాల్పడటం సరికాదన్నారు. దేశానికి మూలవాసులైన దళితుల ఆరాధ్య దైవం అంబేద్కర్ పేరు పార్లమెంట్ భవనానికి పెట్టేందుకు బిజెపి ప్రబుత్వం సరైన నిర్ణయం తీసుకోవాలన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రబుత్వం పోలీసు రిక్రూట్మెంట్లో కటాఫ్ 20మార్కులను ఎస్సీలకు కలపడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని శాసనమండలిలో లేవనెత్తిన ఎమ్మెల్సీ కవితకు ధన్యవాదాలు తెలిపారు. అగ్రవర్ణాల చేతుల్లో ఉన్న అసైన్డ్ భూముల విషయంలో ప్రబుత్వం సరైన నిర్ణయం తీసుకుని గతంలో పట్టాలు పొందిన దళితులకే భూమి వర్తించేలా చట్టం చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రబుత్వం దళితుల కోసం అనేక రకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ దళిత బందుతో వారి అభివృద్ధికి పాటుపడుతుందన్నారు. దళితులు ఎక్కువగా ఉన్న సూర్యాపేటలో 60అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు మంత్రి జగదీశ్ రెడ్డిని కోరగా సానుకూలంగా స్పందించారని అన్నారు. అలాగే గ్రామగ్రామాన అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు మాలమహానాడు కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట మురళీ, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గాజుల రాంబాయమ్మ, రాష్ట్ర కార్యదర్శి అనుముల పూరి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల రమేష్, జిల్లా కార్యదర్శి బొల్లెద్దు వెంకటేశ్వర్లు, ప్రసాద్, మద్దెల రాము, కంచె సరిత, రాయిరాల జానయ్య, దొమల రమణయ్య, వాసా నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## డాక్యుమెంటు పోయినది

మోటకొండూర్ మండల పరిధిలోని కాటపల్లి గ్రామానికి చెందిన నమాల.దయానంద్‌కు సంబంధించిన 360 గజాలు, సర్వే నెంబర్ 396, డాక్యుమెంట్ నెంబర్.179/1982 సంబంధించిన డాక్యుమెంట్ ఉప్పల్ నుండి కాటపల్లికి బసు ్సలో వస్తుండగా పోయినది ఎవరికైనా దొరికినచో సెల్ : 9848923249,9949488802 నెంబర్లను సంప్రదించగలరు.

## మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేస్తాం ..

**హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



అంతరా ్జతీయ హ్యూమన్ రైట్స్‌వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా పట్టణానికి చెందిన నారగోని శంకర్‌గౌడ్ నియమి తులయ్యారు. కానిస్టేబుల్ స్థాయి నుండి ఇంటిలిజెన్స్ ఎస్ఐగా పోలీస్‌శాఖలో బాధ్యతలు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన శంకర్‌గౌడ్ ఉద్యోగ సంఘంలో పలు సేవా కార ్యక్రమాలు చేపట్టి ఉన్నతాధికారుల ప్రశంసలుఅందుకున్నారు. మానవ హక్కుల పరి రక్షణ సమితి జిల్లా అధ్యక్షులుగా అన్ని వర్గా ల ప్రజల హక్కులకై కృషి చేస్తా నని తెలిపారు. శంకర్‌గౌడ్ జిల్లా అధ్యక్షులుగా నియమించడం పట్ల పలు స్వచ్ఛంద సంస్థలు, ప్రజా సంఘాల ్హర్షం వ్యక్తం చేశాయి.

## ప్రభుత్వం రజకబంధు పథకం అమలు చేయాలి

**హుజూర్‌నగర్ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు రజక కులస్థులకు రాష్ట్రవ్యాప్తంగా 5 అసెంబ్లీ స్థానాలను కేటాయించాలని, అదేవిధంగా రజకులకు ఉచిత కరెంట్‌ను స క్రమంగా ప్రభుత్వం అమలు చేయాలని తెలంగాణ రజక రాష్ట్ర అధ్యక్షు లు గోపి, జిల్లా అధ్యక్ష ్డు గూడెపు నాగలింగం అన్నారు. మంగళ వారం పట్టణంలోని ఆర్అండ్‌బి భవనంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో 17 రాష్ట్రాలలో రజక కులస్థులు ఎస్సీ జాబితాలో ఉన్నారని, తెలం గాణలో కూడా రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని, రజకబంధును ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వడ్లాణపు సత్య నారాయణ, రామలింగ ం, వెంకటేశ్వర్లు, రామకోటయ్య, లక్ష్మీనర్సయ య్య, ముత్తయ్య, అంజయ ్య తదితరులు పాల్గొ న్నారు.

## బూరుగడ్డ ఆలయ జూనియర్ అసిస్టెంట్‌గా గోవిందరెడ్డి బాధ్యతలు

**హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మీనరి ్సంహ వేణుగోపా లస్వామి దేవాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా గుమ్మెత గోవిందరెడ్డి బాధ్యతలు స్వీకరిం చారు. ఇదే దేవాలయంలో జూనియర్అసిస్టెంట్‌గా పనిచేసిన కె.కొండారెడ్డి మేళ్లచెరువు స్వయంభు శంభులింగేశ్వరస్వామి దేవాలయానికి బదిలీ కాగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో పని చేసిన గోవిందరెడ్డి బూరుగడ్డ ఆలయానికి బదిలీ అయా ్యరు. ఈ కార్యక్రమంలో కొత్త కళావతి, అర్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు, ఆలయ సిబ్బంది యరగాని కిర ణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రావులపల్లి దంపతుల దాతృత్వం మహోన్నతమైనది

**– రూ.1.05 లక్షలతో రెండు ఫ్రీజర్ల అందజేత**

**నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



ప్రముఖ వ్యాపారవేత్త రావులపల్లి ప్రసాద్ అరుణ దంపతులు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నేరేడుచర్ల మున్సిపాల్టీకి, పెంచికల్‌దిన్న గ్రామపంచాయితీకి రూ.లక్షన్నరతో రెండు ఫ్రీజర్ బాక్స్‌లను అందజే శారు. ఈ సందర్భంగా నేరేడు చర్ల మున్సి పల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, కమీషనర్ నీలిగొం డ వెంకటేశ్వర్లు, పెంచికల్‌దిన్న సర్పంచ్ సుంకర వాణి శ్రీరామ్మూర్తి, లయన్స్‌క్లబ్ మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్ ముడుంబై రామానుజాచార్యులు మాట్లా డుతూ అంతిమ సంస్కారాల సందర్భంలో ఈ ఫ్రీజర్ బాక్స్‌లు అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగ పడతాయన్నారు. గతంలో నేరే డుచర్ల మున్సిపాల్టీకి రూ.18 లక్షల విలువగల వైకుంఠ రథాన్ని అందజేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. నేరేడుచర్ల పరిసర ప్రాంతాలలో తనకు ఉన్న సత్సంబంధాలు, అనుబంధం మేరకు బెంగుళూరులో నివాసం ఉంటున్నప్పటికీ రావుల ప్రసాద్ ఈ ప్రాంతంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఈ ప్రాంతంపై, ఇక్క డి ప్రజలపై తమకు ఉన్న మమకారానికి నిదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల లయన్ ్సక్లబ్ అ ధ్య క్షుడు ఎడవెల్లి సత్యనారాయణరెడ్డి, రీజియన్ చైర్మన్ మాశెట్టి శ్రీనివాస్, కార్యదర్శి చల్లా ప్రభాకర్‌రెడ్డి, కోశాధి కారి జిలకర రామస్వామి, మాజీ రీజియన్ చైర్మన్ సుందరి నాగయ ్య, జోన్ చైర్మన్ బట్టు మధు, ఛార్టర్ ప్రెసిడెం ట్ కొణతం సీతారాంరెడ్డి, మాజీ లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు సుంకరి క్రాంతికుమార్, కౌన్సిలర్లు కొణతం వెంకటరెడ్డి, బచ్చలకూరి ప్రకాశ్, లయన్స్‌క్లబ్ ఉపాధ్యక్షుడు కర్రి సూర్యనారా యణరెడ్డి, మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయ ణరెడ్డి, పెంచికల్‌దిన్న ఎంపిటిసి ఎల్లబోయిన లింగయ్య, లయన్స్‌క్లబ్ సభ్యులు మన్నెం మాల్యాద్రి, లింగనబోయిన రామకృష్ణ, ఉప్పల లక్ష్మారెడ్డి, గంట రంగారెడ్డి, మిర్యాలగూడ లయన్ ్సక్లబ్ అధ్యక్షుడు అనంతరెడ్డి, వల్లం శెట్ల లక్ష్మయ్య, వల్లంశెట్ల కృష్ణయ్య, కర్నాటి మురళి తదితరులు పాల్గొన్నారు.

## పాలకీడులో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఏర్పాటు చేయాలి

**నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



పాలకీడులో ప్రాథమిక ఆరోగ ్యకేంద్రం ఏర్పాటు చేయాలని, దిర్శించర్ల ఉపకేంద్రాన్ని నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో కలపాలని నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ ్యకే ంద్రం అభివృద్ధి కమిటి సమావేశం తీర్మానిం చింది. మంగళవారం నేరేడుచర్లలోని ప్రాథమిక ఆరోగ ్యకేంద్రంలో ఆస్పత్రి అభివృద్ధి కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆస ్ప త్రికి కావలసిన సదుపాయాలపై, సౌకర్యాలు, అవసరమైన సామాగ్రి కొనుగోలు, త్రాగునీరు, ఇంట ర్నెట్ బిల్లు, స్టేషనరీ ఓపి చిట్టీలు, అత్యవసర మందులు తదితరాలకు కావలసిన నిధుల గురించి చర్చి ంచి ఆమో దించారు. ఈ సమావేశంలో పాలకీడు ఎంపిపి భూక్య గోపాల్, నేరేడుచర్ల, పాలకీడు జడ్‌పిటిసిలు రాపోలు నర్స య్య, మాళోతు బుజ్జి మోతీలాల్, పాలకీడు ఎంపిటిసి మీసాల ఉపేందర్, డిప్యూటి డిఎంహెచ్‌వో కె.హర్షవర్ధన్, వైద్యాధికారులు ఎ.నాగయ ్య, ఎన్.ధర్మతేజ, వైద్య ఆరోగ్య సిబ్బంది శ్రీనివాస్, డి.శ్యాంసుందర్‌రెడ్డి, జయమ్మ, సిహెచ్.శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయ ప్రదం చేయండి

**నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



సెప్టెంబర్ 11 నుండి 17 వరకు నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయ ప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యుడు పారేపల్లి శేఖర్‌రావు పిలుపునిచ్చారు. మంగళవారం నేరేడుచర్లలో సిపిఎం పట్టణ, మండల కమిటి సమావేశం లో పాల్గొని మాట్లాడుతూ 1946 నుండి 1948 వరకు తెలంగాణ ప్రాంతంలో జరిగిన సాయుధ రైతాంగ పోరాటం ప్రపంచ చరిత్రలోనే చెప్పుకోదగ్గ పోరాటమన్నారు. నైజాం నవాబు పాలనలో వెట్టి చాకిరికి వ్యతిరేకంగా కమ్యూనిస్ట్‌పార్టీ నాయకత్వంలో కొనసాగిన పోరాటం దున్నే వాడికే భూమి నినాదంతో తెలంగాణ ప్రాంతంలో 4వేల మంది వీరులు మరణించి 10 లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టులదన్నారు. ఈ నెల 14న సూర్యా ్యపేటలో, 17న మిర్యాలగూడలో జరుగు తెలంగాణ పోరాట వారోత్స వాల సభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశానికి కొండపల్లి వరలక్ష్మి అధ్యక్షత వహించగా సిపిఎం పట్టణ, మండల కార్యదర్శులు కొదమగుండ్ల నగేష్, సిరికొండ శ్రీను, సిపిఎం నాయకులు కుంకు తిరపతయ్య, క ట్ట మధుబాబు, మచ్చ సోమయ్య, ఆనగంటి మీనయ ్య, చలసాని అప్పారావు, రాణమ్మ, వెంకటేశ్వర్లు, బుడిగె ధ నుంజయ, ఎడ్ల సైదులు, దేవయ్య, సత్యం, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సమావేశం

**నేరేడుచర్లరూరల్ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మండలంలోని పెంచిక ల్‌దిన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రం అభివృద్ధి కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పటల్ నిర్వహణకు అవసం ్మైన సామాగ్రి కొనుగోలు, త్రాగు నీరు, ఇంటర్నెట్ బిల్లు, స్టేషనరీ, అత్యవసరముల గురించి చర్చించి నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్య క్రమంలో జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య, ఎంపిటిసి ఎల్లబోయిన లింగయ ్య, వైద్యాధికారులు కె. హర్షవర్ధన్, హరికిషన్, సిబ్బంది శ్రీనివాస్, వరమ్మ, చంద్రశేఖర్, గ్రామపెద్దలు సుంకర శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలి

**మేళ్ళచెరువు సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

మండలకేంద్రమైన మేళ్లచెరువులో మంగళవారం జరిగిన సిపిఐ మండలస్థాయి సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి సారెడ్డి పాపిరెడ్డి మాట్లాడుతూ మేళ్లచెరువు- చింతలపాలెం మధ్యలో గల ప్రధాన రహదారిపై నిర్మాణంలోఉన్న రైల్వే బ్రిడ్జిని వెంటనే నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోరారు. తాత్కాలికంగా డైవర్షన్ ఇచ్చినా మట్టి రోడ్డు పెద్ద పెద్ద గుంతలతో, నీటిమయంతో భయంకరంగా ఉందని, మేళ్ళచెరువు నుండి చింతలపాలెం పోయే వాహనదారులకు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. డైవర్షన్ మట్టిరోడ్డును యుద్ధప్రాతిపదికన 24గంటలలో మరమ్మతులు చేపట్టి ప్రమాదాలు నివారించాలని కోరారు. ఈ సమావేశంలో పలు గ్రామాల నాయకులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

**–సర ్పంచ్ యాతం లక్ష్మినరేందర్‌రెడ్డి**

**మాడ్గులపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**



ముఖ్యమంత్రి సహాయనిధి పేదలపాలిట వరం అని పాములపాడు గ్రామపంచా యితీ సర్పంచ్ యాతం లక్ష్మినరేందర్‌రెడ్డి అన్నారు. మాడ్గులపల్లి మండలం పాము లపాడు గ్రామపంచాయితీకి చెందిన తాడురి వంశీ, బత్తుల ఉపేందర్‌లు ఇటీవ ల అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఆర్థిక సహ యం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసకున్నారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు బాస్కర్‌రావు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి తాడురి వంశీకి రూ.32వేలు, బత్తుల ఉపేందర్‌కు రూ.26వేలు మంజూరు చేయించారు. సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను మంగళవారం గ్రామపంచాయితీ సర్పంచ్ యాతం లక్ష్మినరేందర్‌రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు చింతకాయల సైదులుయాదవ్, ఉపాధ్యాక్షుడు శేషగాని వెంకన్నగౌడ్ బిట్టు, మాజీ సర్పంచ్ చింతచర్ల జానయ్య, ఉపాధ్యాక్షుడు శేషగాని వెంకన్నగౌడ్ బిట్టు, వార్డు సభ్యులు అల్గునూరి ఈదయ్య, బి సైదులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు చంద్రారెడ్డి, ఎం.సైదులు, కె.మల్లేష్, టి.కరుణాకర్‌రెడ్డి, సిహెచ్.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అమరుల ఆశయ సాధనలో కమ్యూనిస్టులు ముందుండాలి

**మాడ్గులపల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**



మాడ్గులపల్లి మండలంలోని పాములపాడు గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు నంద్యాల లింగయ్యను స్థూపానికి మంగళవారం సిపిఎం నాయకులు పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం లింగయ ్యను సతీమణిని శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా సిపి ఎం మండల కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడు తూ స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటీష్ వాళ్లతో పోరాడి దేశానికి స్వాంతంత్రం వచ్చినప్పటికి తెలంగాణ రాష్ట్రం నైజం సర్కారు పరిపాలనలోనే ఉందన్నారు. నైజం నవాబులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ప్రజల పక్షాన నిలబడి చేసిన పోరాటంలో నాలుగు వేల మంది వీరులు అమరులైయ్యారన్నారు. అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో కమ్యూనిస్టులు ముందుండి పనిచేయడం జరుగుతుందన్నారు. ఈ కార ్యక్రమంలో గ్రామశాఖ కార్యదర్శి సబ్బు రవీందర్‌రెడ్డి, మండల కమిటీ సభ్యురాలు తంగెళ్ల నాగమణి, సీనియర్ నాయకులు పిండి వెంకట్‌రెడ్డి, చింతచర్ల శ్రీను, చింతచెర్ల లింగయ్య, కోదాడ సోమయ్య, మంగమ్మ, నంద్యాల మా లచ్చమ్మ, ఏర్పుల శాంతమ్మ, నంద్యాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ పోటీ పరీక్షలకు సంబందించిన కటాఫ్ మార్కులు బిసి అభ్యర్థు లకు వర్తింపజేయాలి

**పెద్దవూర, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**

కానిస్టేబుల్ పోటీ పరీక్షలకు సంబందించిన కటాఫ్ మార్కుల తగింపు బీసీ అభ్యర్ధులకు కూడా వర్తింపజేయాలని బీసీ యువజన సంఘం, బీసీ విద్యార్థి సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మోర మధుయాదవ్, జోగు రమేష్‌ముదిరాజ్ డిమాండ్ చేశారు. స్థానికంగా పెద్దవూర మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఓసి, ఎస్సీ, ఎస్టీలకు కటాఫ్ మార్కులు తగ్గించినట్లు గానే బీసీ అభ్యర్ధులకు కూడా తగ్గించాలని ఈ మేరకు అసెంబ్లీలో ప్రకటన చేయాలని విజ్ఞప్తి చేశారు. బీసీ నిరుద్యోగులకు అన్యాయం జరిగితే సహించేది లేదని అన్నారు. విద్య, ఉపాధి రంగాలలో బీసీలకు అన్యాయం జరుగుతూనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు బొడ్డు వెంకట్, ఓరోజు శ్రీనివాసచారి, కోట అంజయ్యయాదవ్, ఈద నాగయ్య, నడ్డి శంకర్, అనిల్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలి

**భువనగిరి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**

ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని తీర్మాణం చేసి కేంద్రానికి పంపాలని తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ భువనగిరి డివిజన్ అధ్యక్షులు బొట ్ల రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ విగ్రహంకు జ్ఞానమాల సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయినా, భారత రాజ్యాంగ నిర్మాణ డాక్టర్ అంబేద్కర్ ఫోటో కరెన్సీ నోట్లపై ఇప్పటికీ ముద్రించకపోవడం విచారకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ వెంకటేష్, జిల్లా అధ్యక్షులు బట్టు రాంచంద్రయ్య, బర్రె సుదర్శన్, బానోతు బాస్కర్, బందారు శివశంకర్, మహ్మద్ షానూర్ బాబా, ఎండి అస్ఘర్, దొడ్డి యాదగిరి, గోపరాజు వెంకటేశ్, భరత్ కుమార్, ముదుగుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కలిసి జీవిస్తున్న ప్రజల మధ్య వైశామ్యాలు పెంచుతున్న బిజెపి

**భువనగిరి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**

దేశంలో కలిసి మెలిసి జీవిస్తున్న ప్రజల మధ్య బిజెపి ప్రభుత్వం వైశామ్యాలు పెంచుతుందని ఆవాజ్ జిల్లా కార్యదర్శి మీర్ ఖాజా అలీ అన్నారు. మంగళవారం భువనగిరి పట్టణంలో ఆవాజ్ జిల్లా కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రజల మధ్య ఘర్షణ సృష్టించి ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తుందని ఇప్పటివరకు తమ పరిపాలనలో ఎంత మందికి ఉద్యోగాలు కల్పించామని, దేశాన్ని ఎంత అభివృద్ధి చేశామని చర్చ జరగకుండా ఘర్షణ వాతావరణం సృష్టిం తమ పబ్బం గడుపుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఎ ఇక్బాల్, గౌరవ అధ్యక్షులు ఎస్‌కె లతీఫ్, ఎస్‌కె ఇమామ్ పాష, మీర్ యూసుఫ్ అలీ, ఎండి.నెహల్ తదితరులు పాల్గొన్నారు.

## సిట్టింగ్ గ్యాలరీ పనులకు శంకుస్థాపన

**భువనగిరి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**



భువనగిరి పట్టణంలోని 26వ వార్డు పరిధిలో ఉన్న స్మశానవాటికలో మున్సిపల్ సాధారణ నిధులు రూ.2 లక్షల 30 వేలతో సిట్టింగ్ గ్యాలరీ పనులకు మంగళవారం వార్డు కౌన్సిలర్ ఈరపాక నర్సింహ శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయి న అంజనేయులు, కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్ విచేసి మాట్లాడారు. మున్సిపల్ జనరల్ ఫండ్ ద్వారా ప్రజల సూచన మేరకు స్మశానవాటికలో దహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న సందర్భంలో అక్కడికి విచ్చేసిన ప్రజలు వర్షానికి గాని, ఎండకుగాని సేదతీరేందుకు కూర్చోడానికి ఒక గ్యాలరీ అవసరం అని బావించి అక్కడ సిట్టింగ్ గ్యాలరీ కొరకు శంకుస్థాపన చేస్తున్నామని ఇట్టి త్వరగా పూర్తిచేసి ప్రజల సౌకర్యార్థం వినియోగంలోకి తీసుకువస్తామని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ నాగిరెడ్డి, టిఓ మూర్తి, వార్డు ప్రజలు దండు యాదగిరి, బట్టుపల్లి రాందాస్, బట్టు సందీప్, దర్శన్, దుబ్బ యాదగిరి, బట్టుపల్లి బక్కయ్య, గాయపాక శ్రవణ్, ఆడెపు శివ తదితరులు పాల్గొన్నారు.

## భూమిలేని పేదలందరికీ ప్రభుత్వ భూములు పంపిణి చేయాలి

**భువనగిరి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**



భూమిలేని పేదలందరికీ ప్రభుత్వ భూము లు దేశవ్యాప్తంగా పంపిణి చేయాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచాలని, కేంద్ర,రాష్ట్ర ప్రభు త్వాలు కనీస వేతనాలు చట్టం ప్రకారం వేతనాలను పెంచి ప్రచారం నిర్వహిం చాలని తెలంగాణన వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య డిమాండ్ చేశారు. మంగళవారం సుందరయ్య భవన్ భువనగిరిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్ ్క షాపు రాష్ట్ర కమిటి సభ్యులు బొల్లు యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగయ్య పాల్గొని మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు, మిగులు భూములు, ఫారెస్ట్ భూములు, వివిధ రకాల భూములు ఉన్నాయని వాటిని భూమిలేని పేదలకు పంపిణి చేయవలసిన పాలకులు వాటిని కార్పోరేట్ శక్తులకు కారు చౌకగా అమ్మి ప్రభుత్వాలు నడుపుతున్నారని ఇది చాలా సిగ్గు చేటని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ,

## రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టండి

**భువనగిరి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**



ఇటీవల కురిసిన బారీ వర్షాలకు మండలం లోని బస్వపురం వెళ్లే దారిలో రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నదని వెంటనే యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టాలని సిపిఐ మండల కార్యదర్శి ముదిగొండ రాములు పేర్కొన్నా రు. ఈ మార్గంగుండా దాతరపల్లి, బస్వపు రం, ముత్తిరెడ్డిగూడెం తదితర గ్రామాలకు అనేక మంది ప్రయాణికులు ప్రయాణి స్తుంటారని రోడ్డుకు సగానికిపైగా కొట్టుకుపోయిందని ఎదురుగా వస్తున్న వాహనాలను తప్పించడానికి రోడ్డు దిగితే ప్రమాదానికి గురికావాల్సి వస్తుందని అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిదులు స్పందించి మరమ్మత్తులు చేపట్టాలనా ్నరు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం

**భువనగిరి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**



బిసి సంక్షేమ సంఘం కేంద్ర అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య జన్మదినం సందర్భంగా మంగళవారం మండలంలోని సహృదయ అనాధ వృద్ధాశ్రమంలో జిల్లా అధ్యక్షులు రావుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం, పండ్ల పంపిణి నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత ఐక్య ్య వేధిక జిల్లా అధ్యక్షులు బట్టు రాంచంద్రయ్య మాట్లాడు తూ నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం బిసిల రాజ్యాధికారం కోసం ఆర్.కృష్ణయ్య చేసిన సేవలు అనిర్వచనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమ నాయకులు కొడారి వెంకటేశ్, మైనార్టీ నాయకులు ఎండి.ఖరీం, వెంకన్న, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## పూర్ణగిరి దేవాలయానికి విరాళం అందజేత

**భువనగిరి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**

మండలంలోని నమాత్‌పల్లి గ్రామంలో పూర్ణగిరి దేవాలయ అభివృద్ధి కోసం నెల్లూరు వాస్తవ్యులు శ్రీనివాసరావు సుందరి దంపతులు రూ.50 వేల విరాళాన్ని దేవస్థాన చైర్మన్ అతికం లక్ష్మినారాయణగౌడ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వామివారి ఉపాసకులు బత్తిని రాములు, ధర్మకర్తలు జిట్ట చంద్రారెడ్డి, బత్తిని వెంకటేశ్‌గౌడ్, ఆవుల శివ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఆర్ఆర్ నిర్మాణంపై వినతి

**భువనగిరి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**



మండలంలోని ఎర్రంబెల్లి గ్రామంలో ఆర్ఆర్ ఆర్ రోడ్డు సర్వే జరుగుతుందని వెంటనే నిలిపివేయాలని ఎంఆర్ఓ వెంకట్‌రెడ్డికి వినతిప త్రం సమర్పించారు. కాగా గతంలో రిలయన్స్ పైప్‌లైన్, బునాధిగాని కాల్వ, కాళేశ్వరం కాల్వలు గ్రామం నుండి పోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోవడం జరిగిందని ఈ రోడ్డు వల్ల గ్రామం పూర్తిగా నష్టపోతుందని పరిశీలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిరికొండ రాజు, పెంటయ్య, ఎన్.వెంకటేష్, లక్ష్మయ్య, పి.కొండల్‌రెడ్డి, ఎస్.ఎట్టయ్య, సత్తయ్య, వెంకటేశం, సరస్వతి, నర్సింహరెడ్డి, మల్లయ్య, మహేష్, లక్ష్మారెడ్డి, సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**భువనగిరి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**



మండలంలోని చందుపట్ల పిఏసిఎస్ దంతూరి నర్సింహ తండ్రి దంతూర సత్తయ్య అనారో గ్యంతో మృతిచెందాడు. ఈ సందర ్భంగా మృతుని కుటుంబానికి రూ.30 వేలు అధ్యక్షులు మందడి లక్ష్మినర్సింహరెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎలిమినేటి మల్లారెడ్డి, డైరెక్టర్ బల్గూరి మదుసూదన్‌రెడ్డి, పల్లెర్ల స్వామి, అంగడి బాలమ్మ, గందమల్ల వెంకటేశ్వర్లు, తోటకూరి శంకరయ్య, చింతల వెంకట్‌రెడ్డి, నల్ల లక్ష్మి, బూర్గు సౌజన్య, పెద్దిటి మల్లారెడ్డి, భువనగిరి అబ్బయ్య, సిబ్బంది నల్లమాస రాములు, గుర్రం నాగరాజు, జి.సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## చేనేత రంగానికి యారన్ సబ్సిడి బిల్లులు ఇవ్వాలి

**భువనగిరి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**



చేనేత కార్మికులకు 40 శాతం సిల్క్ యారన్ సబ్సిడి బిల్లులు అప్‌లోడ్ చేసుకోవాల్సిన వెబ్‌సైట్ నిలుపుదల చేశారని దాన్ని ఓపెన్ చేయాలని తెలంగాణ రాష్ట్ర చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కస్తూరి బిక్షపతి పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ చేనేత జౌళిశాఖ కమీషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా 40 రోజుల నుండి చేనేత కార్మికులకు బిల్లులు అప్‌లోడ్ చేయకుండా నిలుపుదల చేశారని రెండు నెలలకు రావాల్సిన 40 శాతం సబ్సిడి 6 నెలలు గడిచినా రాలేదని, జియో ట్యాగ్ నెంబర్ ఉన్న చేనేత కార్మికులకు గుర్తింపు కార్డులు ఇచ్చి 50 సంవత్సరాలు నిండిన వారికి బార్యభర్తలు అను సంబందంలేకుండా చేనేత పెన్షన్‌లు ఇప్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అమృతం అంజనేయులు, కూరపాటి అంజయ్య, వవల్‌దాస్ ఉప్పయ్య, గొర్ల రమేష్, ఏలూరి లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికులకు పిఆర్‌సి అమలు చేయాలి

**భువనగిరి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**



గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలు పరిష్కరించి 11వ పిఆర్‌సి అమలు చేయాలని కేటగిరి వారిగా వేతనా లు చెల్లించాలని గ్రామ పంచాయతీ ఎంప్లా యిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గణపతి రెడ్డి అన్నారు. సిఐటి యు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ మంగళ వారం కలెక్టరేట్ ఎదురుగా ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వివిద శాఖల్లో, సంస్థల్లో, కార్పోరేటషన్‌లలో పనిచేస్తున్న పర్మినెంట్ ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, క్యాజువల్ డైలీవేజ్ ఫుల్‌టైం, పార్ట్‌టైం వర్కర్స్‌తో పాటు స్కీం వర్కర్లకు, ప్రజాప్రతినిధులకు వేతనాలు పెంచుతూ పిఆర్‌సి అమలు చేసి 30 శాతం వేతనాలు పెంచిందని కానీ గ్రామ పంచాయతీ కార్మికులకు పెంచలేదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, దాసరి పాండు, గ్రామ పంచాతీయ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్త యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్మా జిల్లా అధ్యక్షులు జలెందర్‌రెడ్డిని సన్మానించిన అతహార్

**భువనగిరి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రయివేట్ పాఠశాలల యాజమాన్య సంఘం అయిన ట్రా స్మా జిల్లా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన జిల్లా కేంద్రానికి చెందిన విజ్ఞాన్ పాఠశాలల కరస్పాండెంట్ పగిడాల జలందర్‌రెడ్డిని వైఎస్ఆ ర్‌టిపి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అతహార్ మంగళవారం సన్మానించారు. ఈ కార ్యక్రమం లో పార్టీ నాయకులు వాహెద్, జుబైర్, వసీమ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, పుస్తకాల పంపిణి

**భూదాన్‌పోచంపల్లి రూరల్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**

మండలంలోని దోతిగూడెం గ్రామానికి చెందిన ఎజోలో కెమికల్ కంపెనీ యాజమాన్యం స్థానిక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కంపెనీ సిఎస్ఆర్ నిధుల నుండి 50 మంది విద్యార్థులు పుస్తకాలు, బ్యాగులు, స్టేషనరీ మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ హెచ్ఆర్ ప్రభాకర్, గ్రామ సర్పంచ్ పగిళ్ల స్వప్న రాంరెడ్డి, ప్రధానోపాధ్యాయులు శంకు లింగారెడ్డి, ఉపసర్పంచ్ ముద్దం మల్లయ్య, ఎస్ఎంసి కమిటి చైర్మన్ ముద్దం శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి

**భూదాన్‌పోచంపల్లి రూరల్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**
మండలంలోని దేశ్‌ముకి గ్రామానికి చెందిన దుర్గం లచ్చయ్యకు సిఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.60 వేల చెక్కులను గ్రామ సర్పంచ్ దుర్గం స్వప్న నరేష్, ఎంపిటిసి చిల్లర జంగయ్య యాదవ్‌లు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ దుర్గం శ్రీశైలం, మాజి సర్పంచ్ దుర్గం రాజు, నాయకులు గూండాల రాజారాం, దుర్గం శంకర్, వీరమల్లేశ్, అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.

## 24 గంటల వైద్య సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



**మోటకొండూర్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**
24 గంటల వైద్య సేవలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని టిఆర్ఎస్ మండల అద్యక్షులు బొట్ల యాదయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల వైద్య సేవలు అందించడానికి కృషి చేసిన ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునితా మహేందర్‌రెడ్డికి సహకరించిన రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్‌రావుకు, మంత్రి జగదీశ్వర్‌రెడ్డికి ప్రత్యేక దన్యవాధాలు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిటిసి పన్నాల అంజిరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ అనంతుల జంగారెడ్డి, నాయకులు భూమండ్ల బీరయ్య, సిద్దులు, పైళ్ళ బంగారురెడ్డి, వీరమల్లేశ్, మదు, నాగరాజు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తోపుడుబండ్ల కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**మోత్కూర్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**
కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తోపుడుబండ్ల కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి దాసరి పాండు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మోత్కూర్ పట్టణ కేంద్రంలో తోపుడుబండ్ల కారి ్మకుల జనరల్ బారీ సమావేశం నర్సింహ అద్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ జీవనోపాధికోసం రోడ్డు పక్కనే బండ్లు పెట్టుకుని పండ్లు అమ్ముకుంటున్న కార్మికులకు ప్రభుత్వం రుణాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కూరెళ్ల రాములు, టేకు శ్రీను, యాదయ్య, సోమయ్య, ఆదిలక్ష్మి, భారతమ్మ, శోభ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల వాడకంపై క్షేత్ర ప్రదర్శణ

**మోత్కూర్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**
ఎరువులను పత్తి, వరి దుక్కిలో ఏ రకంగా వాడాలో మండలంలోని పాటిమట్ల గ్రామంలో దండెబోయిన నర్సింహ వరిక్షేత్రాన్ని సందర్శించి డిఈఓ ముప్పిడి అశోక్ సూచనలు చేశారు. మంగళవారం రైతులు వరిపంటల్లో నత్రజని, పోటాషియం ఎరువులను రెండుసార్లు కాకుండా నాలుగు దఫాలుగా వాడుకోవాలని రైతు ఆఖరి దుక్కిలో 45 కిలోలా డిఏపి, నాటు వేసిన తర్వాత 15,20 రోజుల మద్యన 25 కిలోల యునియా చొప్పున మూడు దఫాలుగా వాడాలని ఆయన సూచించారు.

## విఆర్ఏలపై లాఠీచార్జ్ అమానుషం

**మోత్కూర్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**
విఆర్ఏలు గత 50 రోజులుగా దీక్షలు చేస్తున్నా కేసిఆర్ ప్రభుత్వం పట్టించుకోకుండా చాంతియుతంగా చేపడుతున్న దీక్షలపా పోలీసులు అకాలంగా లాఠీచార్జ్ చేయడం అమానుషమని యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి ఉపాధ ్యక్షులు బయ్యాని చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ఆయన మోత్కూర్‌లో విలేకర్లతో మాట్లాడుతూ విఆర్ఏలు వారి సమస్యలపై దీక్షలు చేస్తూ 30 మందికి పైగా మరణించినా వారి కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటని, వారి హక్కులకు ప్రభుత్వం హామి ఇచ్చి కెసిఆర్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని అన్నారు.

## గురుకుల పాఠశాలలో వైద్య శిభిరం ఏర్పాటు



**అడ్డగూడూర్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**
మండలంలోని మంగమ్మగూడెం బాలికల గురుకుల పాఠశాలలో ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి రక్త నమూనాలను తీసుకుని శాతాన్ని పరిశీలించారు. అవసరం ఉన్నవారికి మందులు పంపిణి చేశామని మండల వైద్యాధికారి డాక్టర్ పి.నరేష్‌కుమార్ తెలిపారు.

## పార్లమెంట్‌కు అంబేద్కర్ పేరు పెట్టాలని సిఎం ప్రకటించడం వల్ల హర్షం

**అడ్డగూడూర్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**
దేశ రాజదాని డిల్లిలో నూతనంగా నిర్మించిన పార్లమంట్ భవనానికి భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును పెట్టాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పక్షాన అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించడం హర్షనీయం, చారిత్రాత్మకం అని మోత్కూర్ ఏఎంసి మాజి చైర్మన్ చిప్పలపల్లి మహేందర్‌నాద్ అన్నారు. దళిత సంఘాల డిమాండ్‌ను సమర్ధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయం తీసుకోవడంతో హర్షం వ్యక్తం చేశారు.

## మృతుని కుటుంబానికి సంతాపం వ్యక్తం చేసిన ఎంపిపి

**అడ్డగూడూర్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**
మండలంలోని చిర్రగూడూర్ గ్రామానికి చెందిన దర్శనాల సోమయ్య(60) అనారోగ్యంతో మృతిచెందడంలో అడ్డగూడూర్ ఎంపిపి దర్శనాల అంజయ్య, జెడ్పిటిసి శ్రీరాముల జ్యోతి మృతుని కుటుంబాన్ని పరామర్శించి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎంపిపి అంజయ్యకు స్వయాన అన్నకొడుకు కావడంతో పట్టలేని దుక్కాన్ని వ్యక్తం చేశారు. ఆయనతో పాటు సర్పంచ్ కమ్మంపాటి పరమేష్‌గౌడ్, వార్డు సభ్యులు మందుల సోమయ్య, శ్రీరాముల నర్సయ్య, దర్శనాల యాదగిరి, నాగయ్య, కమ్మంపాటి మల్లేశ్‌గౌడ్ తదితరులు నివాళులు అర్పించారు.

## మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేస్తాం

**గుండాల, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**
త్వరలో జరుగనున్న మునుగోడు ఉప ఎన్నికల్లో కాషాయం జండా ఎగురవేస్తామని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం దీమా వ్యక్తం చేశారు. మంగళవా రం ఆయన గుండాల మండల కేంద్రంలో విమోచన దినోత్సవంలో భాగంగా సర్దార్ వల్లాబాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల లు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోపు పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అహర్నిషలు కృషి చేయాలని పార్టీ కార్యకర ్తలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు మరాటి బీరప్ప, నాయకులు బయ్యాని చంద్రశేఖర్, చేడ నాగయ్య, యాదవరెడ్డి, విజయబాస్కర్‌రెడ్డి, చొప్పరి పరమేష్, శ్రీను, గడ్డం దయాకర్, బాలకృష్ణ, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ అవార్డులపై సమావేశం

**ఆత్మకూర్(ఎం), సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**
మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నేషనల్ ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డులపై పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఆవుల రాములు మాట్లాడుతూ అవార్డుల ఎంపిక కోసం గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. అన్ని గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపిఓ పద్మావతి, ఏపిఓ బి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లాబాయి పటేల్‌కి నివాళులు



**ఆత్మకూర్(ఎం), సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**
భారతీయ జనతాపార్టీ ఆద్వర్యంలో సెప్టెంబర్ 17 సందర్భంగా సర్దార్ వల్లాబాయి పటేల్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. తెలంగాణ విమోచన దినాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా బిజెపి నాయకులు బొబ్బల ఇంద్రారెడ్డి, గజరాజు కాశీనాథ్‌లు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు లోడి వెంకటయ్య, బండారు సత్యనారాయణ, నాగం శేఖర్‌రెడ్డి, బబ్బూరి శివలింగం, పొన్నగాని రవీందర్, ప్రశాంత్, సోమేష్ తదితరులు ఉన్నారు.

## చేనేత ఐక్యవేధిక రాష్ట్ర కార్యదర్శిగా గడ్డ రమణయ్య



**హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 13ః**
జాతీయ చేనేత ఐక్యవేధిక రాష్ట్ర కార్యదర్శిగా హాలియా మున్సిపాలిటీకి చెందిన గడ్డం రమణయ్య నియమితులయ్యారు. ఈసందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్ రాష్ట్ర కమిటీ సమావేశంలో నియామక పత్రాన్ని అందజేశారు. రమణయ్య రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైనందుకు పద్మశాలి సంఘం అధ్యక్షులు కుక్కడల అంజనేయులు కొంగరి రవి, కుక్కడాల చంద్రమౌళి, నామని సుధాకర్, రాపోలు వాసు, కొంగరి రమణయ్య, పలువురు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ పత్తి రసాయనాలపై రైతులకు అవగాహన



**హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 13ః**
అనుముల మండలం మారేపల్లి గ్రామంలో కేవీకె కంపసాగర్ ఆర్ఏడబ్ల్యుఈపీ విద్యార్థులు మంగళవారం ఇన్ఫర్మేషన్ సెంటర్‌ను స్థాపించారను. ఈసందర్భంగా విద్యార్థులు పత్తి పంటలో వచ్చే చీడపురుగుల నివారణ గురించి రైతులకు అవగాహన కల్పించారు. అదే విధంగా వివిధ పంటలలో వచ్చే చీడపురుగుల, తెగుళ్ల వాటి నివారణ గురించి తెలియజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల విద్యార్థులు నెల్లికొండ భరద్వాజ్, పాశం కిరణ్‌రెడ్డి, గార్లపాటి మధు, ఎమ్‌డీ మజీద్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాల ఫలితమే పోడు భూములపై సమన్వయ కమిటీ ఏర్పాటు



**హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 13ః**
గిరిజన, ప్రజా సంఘాలతో పాటు వామపక్షాల పోరాటాల ఫలితంగానే జిల్లా సమన్వయ కమిటీలను ఏర్పాటు చేస్తూ జీవో నెంబర్ 140 విడుదల చేయడాన్ని హర్షిస్తున్నట్లు గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కొర్ర శంకర్ తెలిపారు. మంగళవారం హాలియాలో ఏర్పాటు చేఇన సమావేశంలో మాట్లాడుతూ జిల్లా సమన్కవయ కమిటీ సమావేశాలను జాప్యం చేయకుండా త్వరగా నిర్వహించి పోడు ధరఖాస్తులన్నీటిని గ్రామ కమిటీలు స్థాయిలో పరిశీలన ప్రక్రియను అదేశాలు ఇవ్వాలన్నారు. ధరఖాస్తు పరిశీలనలో ప్రజా ప్రతినిధులు జోక్యాన్ని నివారించేందుకు జిల్లా కలెక్టర్లు తగు చర్యలు తీసుకోవాలని పోడు సాగుదాలు ధరఖాస్తుల పరిశీలన త్వరితగతిన పూర్తి చేసి క్కు పత్రదాలు ఇచ్చేందుకు కాలపరిమతిలో కూడిన షెడ్యూల్ ప్రటకించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పోడ రైతులపై అక్రమ కేసులను ఎత్తివేయలని కోరారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు రమావత్ నరేస్, సపావత్ శివ, నేనావత్ అశోక్‌కుమార్, దత్తునాయక్, అనిల్, గణేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## మారేపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణమాసం కార్యక్రమం



**హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 13ః**
అనుముల మండలం రామడుగు సెక్టార్ మారేపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం పోషణమాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఏసీడీపీవో సవుర్ణ సూపర్‌వైజర్ రమాదేవిలు గర్భవతులు, బాలింతలు, పిల్లలు తీసుకోవాల్సిన పోషణ అహారం, పరిశుభ్రత, ప్రీ స్కూల్ ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. అదే విధంగా అనీమియా రాకుండా మొదటిలోనే గుర్తించి ఏఎన్ఎమ్‌లతో హెచ్‌పీ టెస్టుఉ చేయించుకొని దానికి తగిన పోషకాఅహారం, పరిశుభ్రత పాటించాలని అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి గర్భినీ స్త్రీలకు సామూహిక సీమాంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో సెక్టార్ అంగన్‌వాడీ టీచర్స్ శిరీష, రేణుక, జయమ్మ, యమున, శ్రీదేవి, ఫిరోజ్, అశాలు రమణమ్మ, కౌసల్య, తల్లులు, గర్భినీలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ జోడొ బూత్ జోడోను విజయవంతం చేయాలి

**హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 13ః**
మునుగోడు ఉప ఎన్నికల నేపధ్యంలో మనుగోడులో నిర్వహించనున్న యూత్ జోడొ, బూత్ జోడొ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. పీఅర్‌ర్ గార్డెన్స్‌లో నిర్వహించే సమావేశానికి రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి హాజరవుతారని కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ కార్యకర్తలంతా మునుగోడు అభ్యర్తి పాల్వాయి స్రవంతి గెలుపుకోసం శ్రమించాలని సమావేశానికి జిల్లాలోని అన్ని నియోజకవర్గ, మండల యువజన ప్రతినిధులంతా హాజరై జయప్రదం చేయాలని కోరారు.

## ఘనంగా విఘ్ననాధుని పూజలు



**భక్తులకు అన్నదానం**

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**
వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవాలయం వద్ద శ్రీవేణుగోపాలస్వామి భక్త మండలి యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన భారీ గణనాధునికి మంగళవారం ఘణంగా పూజలు నిర్వహించారు. వినాయకుని వద్ద పూజల అనంతరం పట్టణానికి చెందిన వడ్డెగోని నర్సింహ్మా గౌడ్ నాగమణిల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపిని, అన్నదాతలను కమిటి సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నార్కట్‌పల్లి సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు, టీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు పుల్లెంల వెంకట్, దోసపాటి విష్ణుమూర్తి, పుల్లెంల ముత్తయ్య, బొబ్బలి మల్లేష్, రాధారపు భిక్షం, గుండె రవి, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, వడ్డెగోని రామలింగం, దూదిమెట్ల సత్తయ్య, పుల్లెంల అచ్చాలు, వేముల నర్సింహ్మా ,గడ్డం పశుపతి, రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ పోరులో కమ్యూనిస్టుల పాత్ర మరువలేనిది



**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**
నిజాం నవాబు నిరంకుశత్వానికి వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం లో కమ్యూనిస్టుల పాత్ర మరువలేనిదని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. మండలంలోని ఆరెగూడెం గ్రామంలో దివంగత కా మ్రేడ్ లడే లింగయ్య స్మారక స్థూపాన్ని మంగళవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్థూపానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. నాడు రజాకార్లు, దొరలు, భూస్వాముల అరాచకాలకు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటంలో కమ్యూనిస్టులు ప్రాణ త్యాగాలు చేశారన్నారు. భూమి, భుక్తి, విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని మతాల మధ్య జరిగినట్లుగా చిత్రీకరించడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. కమ్యూనిస్టు నేతగా లింగయ్య పార్టీకి, గ్రామానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, మండల కార్యదర్శులు ఆరూరి శ్రీను, అవిశెట్టి శంకరయ్య, మల్లం మహేష్, లడే రాములు, ఐతరాజు నర్సింహ, రుద్రారపు పెద్దులు, ఆరూరి స్వామి, జానయ్య, ప్రజా సంఘాల నాయకులు పేర్వారం రాములు, లడే శేఖర్, లడే శ్రీను, నంద్యాల శ్రీను, ఖలీల్, అంజయ్య, పంది నరేష్, జోగు రాజు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఆసరా పెన్షన్ ఇవ్వాలి

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**
అనవసర నిబంధనలు పెట్టి అర్హులను ఫించన్లకు దూరం చేయవద్దని కాంగ్రెస్ పార్టీ గుండ్రాంపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. గత కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఆసరా ఫించన్లను మంజూరు చేసిన ప్రభుత్వం విచారణ చేయకుండా లేనిపోని నిబంధనలతో కొందరికే ఫించన్లు మంజూరు చేసిందని, అర్హులైన వారికి ఇవ్వకపోవడం భాదాకరమన్నారు. ఒక కుటుంబంలో ఒకరికే ఫించన్ ఇస్తామనడం, ఆదరణకు నోచుకోని ప్రభుత్వ ఉద్యోగుల తల్లిదండ్రుల ఫించన్లను తొలగించడం సరైంది కాదన్నారు. ధరఖాస్తు చేసుకుని అర్హత ఉన్నా ఫించన్ రాక పలువురు లబ్దిదారులు ఆందోళన చెందుతున్నారని,. అర్హులైన వారికి వెంటనే ఫించన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## అరెస్టులు అప్రజాస్వామికం

**నడిగూడెం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**
సమస్యలు పరిష్కరించాలని ఛలో అసెంబ్లీకి తరలివెళ్తున్న ఉపాధ్యాయులను ముందస్తుగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని మండల యుటిఎఫ్ అధ్యక్షుడు మోతీలాల్‌నాయక్ అన్నారు. మంగళవారం ఉపాధ్యాయులను పోలీసులు అరెస్టు చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు.

## ప్రజా సమస్యలపై అధ్యయనం

**నడిగూడెం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**
మండలంలోని వల్లాపురం గ్రామంలో మంగళవారం రైతు సంఘం ఆధ్వర్యంలో నాయకులు ప్రజా సమస్యలపై అధ్యయనం చేశారు. ఇంటి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామాల్లో మౌళిక సదుపాయాలను కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. నేటికీ ఎంతో మంది నిరుపేదలకు రేషన్ కార్డులు అందని పరిస్థితి నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ హుస్సేన్, అనీఫ్, ఖాసిం సాహెబ్, బాలసైదులు, నాగుల్‌మీరా తదితరులు పాల్గొన్నారు.

## రూ. 10 వేలు ఆర్దిక సహాయం



**నడిగూడెం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**
మండలంలోని చాకిరాల గ్రామానికి చెందిన పి. మణెమ్మ మృతి పట్ల టిఆర్ఎస్ నాయకులు సంతాపం ప్రకటించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. మృతురాలి కుటుంబ సభ్యులకు మంగళవారం రూ. 10 వేలు ఆర్ధిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనంతుల ఆంజనేయులు, బాణాల నాగరాజు, నర్సింహారెడ్డి, సుధాకర్, శ్రీను, నారాయణరెడ్డి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సింగిల్‌విండో చైర్మన్ వెంకటరెడ్డి మృతి

**నడిగూడెం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**
మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన నడిగూడెం మాజీ సింగిల్‌విండో చైర్మన్ బూతుకూరి వెంకటరెడ్డి మంగళవా రం మృతి చెందారు. సింగిల్‌విండో చైర్మన్‌తో పాటు టిడిపి, టిఆర్ఎస్ పార్టీలలో పలు పదవులను నిర్వహించారు. సీనియర్ నాయకుడిగా పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. వివిధ పార్టీల నాయకులు ఆయన మృతి పట్ల సంతాపం తెలిపారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. వెంకటరెడ్డి మృతి తీరని లోటని భృాదాకరమన్నారు. ఆయన మృతి పట్ల ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు, సర్పంచ్‌లు అనసూర్యమ్మ, గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్, దేవబత్తిని వెంకటనర్సయ్య, పగడాల పద్మ ప్రభాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బూతుకూరి వెంకటరెడ్డి, నాయకులు కిన్నెర నాగయ్య, శ్రీనివాసరెడ్డి, నర్సింహారావు, నేలమర్రి వెంకటమ్మ, తిరుపతమ్మ, పాలడుగు ప్రసాద్, అంతిరెడ్డి, బెల్లంకొండ సత్యనారాయణ, పందిరి నాగిరెడ్డి తదితరులు సంతాపం ప్రకటించారు. మృతుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరం

**మునగాల, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**
మండల కేంద్రంలో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు. జిల్లా క్షయ వ్యాధి నిర్మూలణాధికారి డాక్టర్ జి.చంద్రశేఖర్ క్షయ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. క్షయ వ్యాధి ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధి అని, ఇది ఒకరి నుండి మరొకరికి దగ్గినప్పుడు తుంపర్ల ద్వారా సంక్రమిస్తుందన్నారు. ఈ వ్యాధి వచ్చిన వారు భయపడాల్సిన అవసరం లేదని, వ్యాధిగ్రస్తులకు కావాల్సిన మందులన్నీ అందుబాటులో ఉన్నాయన్నారు. ఆరు నెలల పాటు మందులు వాడితే వ్యాధి పూర్తిగా తగ్గిపోతుందన్నారు. క్షయ వ్యాధి అనుమానిత లక్షణాలు ఉన్న వారు వెంటనే సమీపంలో ఆరోగ్య కేంద్రానికి వెళ్లి సంబంధిత ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం నిమిత్తం ప్రభుత్వం ప్రతి నెల రూ. 500 బ్యాంకు ఖాతాలో జమ చేస్తుందన్నారు. టిబి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని పరీక్షలు చేయించుకోవాలని, క్షయ వ్యాధిరహిత సమాజాన్ని నిర్మించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యాదా రమేష్, క్షయ వ్యాధి సూపర్‌వైజర్ నిమ్మల వెంకటేష్, ల్యాబ్ టెక్నీషియన్ కవిత, ఆరోగ్య కార్యకర్తలు సుజాత, టిబి నోడల్ పర్సన్ మధుకర్, ఆశా కార్యకర్తలు నాగలక్ష్మి, అనిత, వాణి, వనజ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అనాధాశ్రమంలో వృద్ధులకు పండ్ల పంపిణీ



**మునగాల, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**
బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య పుట్టిన రోజు వేడుకలు మంగళవారం మండలంలోని ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. బిసి విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ అనాధలు, వృద్దులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బలహీన వర్గాల కోసం దశాబ్దాల కాలం పాటు పోరాడుతున్న ఆర్. కృష్ణయ్య మరెన్నో పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## నులి పురుగుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**మునగాల, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**
మండల పరిధిలోని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ నెల 15న నిర్వహించే నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్యాధికారి దిలీప్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, ప్రభుత్వ ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. 1-2 సంవత్సరాల పిల్లలకు సగం మాత్ర, 3-19 సంవత్సరాల వారికి ఒక మాత్ర ఇవ్వాలని తెలియజేశారు. చేతులను శుభ్రంగా కడుక్కుని నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్యాధికారి రజిత, హెల్త్ సూపర్‌వైజర్లు శ్రీనివాస్, వినోద, హెల్త్ అసిస్టెంట్లు లింగం రామకృష్ణ, లింగయ్య, ఎఎన్ఎంలు, ఆశా, అంగన్‌వాడీ వర్కర్లు, ప్రభుత్వ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతు సంఘం నూతన కమిటీ ఎన్నిక



**మునగాల, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**
మండలంలోని మాధవరం గ్రామంలో రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రైతు సంఘం గ్రామ మహాసభ జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిధులుగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బుర్రి శ్రీరాములు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం రైతులు పండించిన పంటకు మద్దతు ధర చట్టాన్ని పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని, రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం లక్ష రూపాయలలోపు బ్యాంకు రుణాలను ఏకకాలంలో మాఫీ చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కౌలు రైతులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆయన కోరారు. అనంతరం నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎలక జాన్‌రెడ్డి, కార్యదర్శి ఆరె చంద్రశేఖర్‌రెడ్డి, వీరితో పాటు మరో తొమ్మిది మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఆరె రామకృష్ణారెడ్డి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, బట్టు నాగయ్య, రైతు సంఘం సభ్యులు ఆరె మోహన్‌రెడ్డి, వల్లదాసు నరసయ్య, పెద్ద సైదయ్య, దేశగాని వీరబాబు, వీరస్వామి, సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయస్వామి దేవాలయంలో అన్నదానం

**కోదాడ టౌన్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఇటీవల ప్రతిష్టించిన అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండి స్వామి వారికి పంచామృతాభిషేకాలు, ఆకుపూజ, పుష్పాలంకరణ వంటి పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు కన్నుల పండుగగా నిర్వహించారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు జూకూరి అంజయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, అన్నదాతలు వంగవీటి రామ్మూర్తి అండ్ సన్స్, కిరణ్ టెక్స్‌టైల్స్, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ, అప్పారావు, వాసు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ నిర్ణయం హర్షణీయం

**కోదాడ రూరల్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



అసెంబ్లీ సాక్షిగా పోలీస్ కానిస్టేబుల్ నియామకంలో కట్ ఆఫ్ మార్కులను తగ్గించడమనేది ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు సువర్ణావకాశమని, ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు పట్టణ టిఆర్ఎస్వి అధ్యక్షుడు బొర్రా వంశీనాని అన్నారు. మంగళవారం స్థానిక గ్రంథాలయ భవనంలో సిఎం కెసిఆర్, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా సిఎం కెసిఆర్ తీసుకున్న నిర్ణయం ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి పట్ల వారికున్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. నిర్ణయం రాష్ట్రంలోని ఎంతో మంది ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఉద్యోగావకాశాలు కలిగే అవకాశం ఉందని, ఇందుకు వారిని యావత్ నిరుద్యోగులు రుణపడి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చందు నాగేశ్వరరావు, గ్రంథాలయ అధ్యక్షుడు రహీం, టిఆర్ఎస్ నాయకులు బత్తుల ఉపేందర్, పాషా, గుండెల సూర్యానారాయణ, ఖాజా, చీమ శ్రీను, తమలపాకుల లక్ష్మీనారాయణ, సిద్దెల రాంబాబు, యేసు, రాచకొండ సత్యం, దేవపంగు కిరణ్, సందీప్, తరుణ్, కరుణాకర్, పలువురు టిఆర్ఎస్వి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నులి పురుగుల నిర్మూలనపై శిక్షణ కార్యక్రమం

**కోదాడ రూరల్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

ఈ నెల 15 నుండి 22 వరకు జరగబోయే జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయడానికి గాను ఉపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్తలకు, అంగన్‌వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలకు మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధీర్ చక్రవర్తి మాట్లాడుతూ 1-19 సంవత్సరాల పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేసి నులిపురుగులను నిర్మూలించాలని, 1-2 సంవత్సరాల పిల్లలకు సగం మాత్ర, 3-19 సంవత్సరాల వారికి ఒక మాత్ర ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈవో సాంబశివరావు, సూపర్‌వైజర్ సిద్దమ్మ, హెల్త్ అసిస్టెంట్‌లు విజయకుమార్, శ్రీనివాస్, కృష్ణ, ఎఎన్ఎంలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## భాదిత కుటుంబానికి ఆర్ధిక సహాయం

**మర్రిగూడ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



మండల పరిధిలోని కొట్టాల గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నేర్లకంటి చిన్నమారయ్య అకాల మృతి చెందడంతో శివన్నగూడ ఎఫ్ఎస్‌సిఎస్ బ్యాంకు చైర్మన బాలం నర్సింహ మంగళవారం భాదిత కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ సహాయం కింద రూ. 10 వేలు ఆర్ధిక సహాయం అందజేశారు. భవిష్యత్‌లో భాదిత కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని భరోసా కల్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, టిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు గంట కృష్ణ, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు జనగాం రాజుగౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలు మరువలేనివి

**మర్రిగూడ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో సర్ధార్ వల్లభాయ్ పటేల్, చాకలి ఐలమ్మ, కొమరం భీమ్‌లకు నివాళులర్పించారు. నిజాం పాలన నుండి తెలంగాణ ప్రాంత విముక్తికై సర్దార్ పటేల్ నేతృత్వంలో నిర్వహించిన ఆపరేషన్ పోలో ప్రారంభించిన రోజు సందర్భంగా సర్ధార్ వల్లభాయ్ పటేల్‌కు నివాళులర్పించారు. అదే విధంగా నిజాం వ్యతిరేక పోరాటానికి నాయకత్వం వహించిన కొమరం భీమ్, చాకలి ఐలమ్మ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు చెరుకు శ్రీరామ్‌గౌడ్, ఉపసర్పంచ్ గొర్రె అలివేలు నర్సింహ, నర్రా పరమేష్, చాపల వెంకన్న, పెద్దగోని సతీష్, విఎస్ రాజేందర్‌నాయక్, రఘు, శ్రీరామ్, శేఖర్, రవి, మారయ్య, నవీన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూనిర్వాసితుల వంటా వార్పు

**మర్రిగూడ, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



గత 13 రోజులుగా నిరంతరం కొనసాగుతున్న భూనిర్వాసితుల ధర్నా రోడ్డుపై వంటా వార్పుతో 13వ రోజుకు చేరింది. మండలంలోని ఖుదాభక్షపల్లి, రామిరెడ్డిపల్లి, అజిలాపురం, లోయపల్లి గ్రామాలకు చెందిన చర్లగూడ ప్రాజెక్టు ముంపు భూనిర్వాసితులు తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం వంటా వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డికి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. భూ నష్టపరిహారంతో పాటు ఆర్అండ్ఆర్ ప్యాకేజిని అందజేసి తమ కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించేందుకు ఉద్యోగావకాశాలు కల్పించాలని వినతిపత్రంలో కోరారు. చర్లగూడ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా తాము కోల్పోయిన భూములకు కనీసం మార్కెట్‌లో కుంట భూమి కూడా లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందు కోసం రాష్ట్ర సిఎం కెసిఆర్ పునరాలోచన చేసి తమకు న్యాయం జరిగే విధంగా చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిచో మునుగోడు ఉప ఎన్నికల్లో భాగంగా తమ ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఎస్ఐ సైదాబాబు నిర్వాసితులతో మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ప్రభుత్వానికి తమ డిమాండ్లను గుర్తించే విధంగా ధర్నాను సాగించాలని, చట్టానికనుగుణంగా సహకరించాలని ఆయన నిర్వాసితులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భూనిర్వాసితులు వెన్నమనేని సుధాకర్, యాదగిరిరావు, కారింగు నర్సింహ, పగిళ్ల నీలయ్య, ఐతగోని జంగయ్య, పున్నం వెంకటేష్, పంగ లక్ష్మయ్య, పగిళ్ల వెంకులు, ఓంకార్, లఫంగి మల్లయ్య, ఐతగోని రాజు, సిరపంగి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నేడు కిష్టాపురం చెరువులో చేప పిల్లలను విడుదల చేయనున్న మంత్రి తలసాని

**మునుగోడు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కిష్టాపురం చెరువులో రాష్ట్ర పశుసంవర్ధకశాఖ, పాడి అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డితో కలిసి చేప పిల్లలను విడుదల చేయనున్నట్లు మండల టిఆర్ఎస్ నాయకులు తెలిపారు. అదే విధంగా మత్స్యకారులతో ముఖాముఖి, గొర్రెలు, మేకలు ఆరోగ్య శిబిరం, వ్యాక్సినేషన్ కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

## కరపత్రాల ఆవిష్కరణ

**మునుగోడు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**




మండల కేంద్రంలోని శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఈ నెల 17న విశ్వకర్మ భగవాన్ యజ్ఞా మహోత్సవం నిర్వహిస్తున్నందున మంగళవారం కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం మండల అధ్యక్షుడు కొండోజు వెంకటాచారి, ప్రధాన కార్యదర్శి చొల్లేటి నర్సింహచారి, బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుంటోజు వెంకటాచారి, శ్రీరామోజు శ్రీనివాస్‌చారి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## 10 లక్షల ఎకరాల భూ పంపిణీ తెలంగాణ సాయుధ పోరాటంతోనే సాధ్యమైంది

**కనగల్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

నాడు నిజాం సర్కార్‌కు వ్యతిరేకంగా జమీందారులు, జాగీర్ధార్‌ల ఆగడాలను ఆటకట్టించి 10 లక్షల ఎకరాల భూమి పంపిణీ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంతోనే సాధ్యమైందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి అన్నారు. సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో కనగల్ మండలంలోని బుడమర్లపల్లి గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కోయ అనంతరెడ్డి స్థూపానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ కోయ అనంతరెడ్డి నాయకత్వాన నల్లగొండ ప్రాంతంలో దున్నేవాడికే భూమి కావాలని వెట్టిచాకిరీ నుండి ప్రజలకు విముక్తి కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కందుల సైదులు, మండల కమిటీ సభ్యులు ఎండి అక్రమ్, సుల్తానా, కారింగు పెదవెంకులు, రామచంద్రు, పగిడి సైదులు, పంతంగి మల్లయ్య, అనుముల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నులి పురుగుల నిర్మూలనపై శిక్షణ కార్యక్రమం

**అనంతగిరి, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**



ఈ నెల 15 నుండి 22 వరకు జరగబోయే జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయడానికి గాను ఉపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్తలకు, అంగన్‌వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలకు మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ నిరంజన్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ 1-19 సంవత్సరాల పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేసి నులిపురుగులను నిర్మూలించాలని, 1-2 సంవత్సరాల పిల్లలకు సగం మాత్ర, 3-19 సంవత్సరాల వారికి ఒక మాత్ర ఇవ్వాలని తెలియజేశారు. డాక్టర్ శ్రీనివాస్‌నాయక్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 1-19 సంవత్సరాల పిల్లలు 5214 మంది లక్ష్యంగా ఉన్నట్లు తెలిపారు. ఈ నెల 15న అనివార్య కారణాల వలన మాత్ర వేయనివారికి 22న వారికి ఆల్బెండజోల్ మాత్ర వేయబడుతుందని, ఈ కార్యక్రమం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మిక సంఘం మండల మూడవ మహాసభను జయప్రదం చేయండి

**సిఐటియు మండల కన్వీనర్ రణపంగా కృష్ణ**

**పెన్ పహాడ్ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**

ఈనెల 15న పెన్ పహాడ్ మండలం అనంతారం గ్రామంలో జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం పెన్ పహాడ్ మండల ఐదవ మహాసభ ను జయప్రదం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ రణపంగా కృష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం అనంతారం గ్రామంలో మండల మహాసభకు సంబంధించిన కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య 1934వ సంవత్సరంలో తన సొంత గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘాన్ని స్థాపించాడని అన్నారు. నాటి నుండి నేటి వరకు పేదలు ,వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం వ్యవసాయ కార్మిక సంఘం నిరంతరం ఉద్యమిస్తుందఅన్నారు. సంఘం పోరాట ఫలితంగా భూసంస్కరణ చట్టం ,కనీస వేతన చట్టం ,గ్రామీణ ఉపాధి హామీ చట్టం ,అటవీ హక్కుల చట్టం ,తెలంగాణ రక్షిత కవులుదారుల చట్టం, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్, అత్యాచార నిరోధక చట్టం వంటి అనేక చట్టాలు సాధించుకోవడం జరిగిందన్నారు .వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పేదలకు సాగుభూములు ఇవ్వాలని ,ఇండ్లు ఇళ్ల స్థలాలు కోసం, కులవృక్ష, అంటరానితనానికి వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు నిర్వహించడం జరిగిందన్నారు. పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీల వేతనాలను వెంటనే విడుదల చేయాలని కోరారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా గ్రామీణ ప్రాంతంలో ఉన్న వ్యవసాయ కూలీలకు రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 15న జరిగే మండల మహాసభకు ముఖ్య అతిథిగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు గుంజ వెంకటేశ్వర్లు అనంతారం గ్రామ పోరాట కమిటీ నాయకులుమామిడి అంబేద్కర్ మామిడి అంబేద్కర్, మామిడి కిరణ్, మామిడి దాస్ ,మామిడి కృష్ణ ,జక్కి శ్రీనివాస్,జక్కి నరసయ్య,రంగయ్య, నారాయణ పాల్గొన్నారు.

## రైతులకు అవగాహన

**పెన్ పహాడ్ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని లింగాల గ్రామంలో మంగళవారం రైతులకు వరి సాగులో తడిపోడి విధానం గురించి సంస్థ డైరెక్టర్ గౌస్ మియా మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితుల వలన భూగర్భ జలాలపై ఒత్తిడి పెరగడం వల్ల వ్యవసాయంలో నీటి సమర్థ యజమాన్య పద్ధతులను పాటించడం ఎంతో అవసరం ఉంది. ప్రపంచవ్యాప్తంగా సగం కంటే ఎక్కువ జనాభా ప్రధాన ఆహార పంటగా వరి దీనిని పండించడానికి ఎక్కువ మోతాదులో నీరు అవసరం ప్రస్తుతం మనం వరి పండించే పద్ధతి కిలోబియ్యం ఉత్పత్తి చేయడానికి మూడు వేల నుండి 500 నీరు అవసరం ఉంటుంది. ఇది ఇతరహార ధాన్యాల ఉత్పత్తికి అయ్యే నీటి వినియోగం కంటే రెండు మూడు రెట్లు అధికం కనుక తక్కువ నీటితో ఎక్కువ ఉత్పాదకత సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉంది తక్కువ నీటితో దిగుబడులు తగ్గకుండా పండించడానికి మరియు వాతావరణ పరిరక్షణకు కోర్ కార్బన్ ఎక్స్ సొల్యూషన్ మరియు స్వామి వివేకానంద గ్రామీణ అభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో వారిలో తడి పొడి సాగు నీటి యజమాన్యం తగ్గడంతోపాటు వినియోగ సామర్థ్యం పెరుగుతుంది. అంతేకాకుండా వాతావరణానికి ప్రమాదకారి కాలుష్య కారకమై మిథేన్ వాయువు విడుదల కూడా ఈ పద్ధతిలో తగ్గుతుంది. ఈ విధానంలో వరి సాగు చేయడం వలన వేరు వ్యవస్థ బాగా అభివృద్ధి చెంది చేను కింద పడిపోదు చీడపీడలు ముఖ్యంగా దొమపోటు ఉధృతి ఉండదు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మామిడి వెంకన్న జిల్లా సూపర్వైజర్ యాకూబ్ నాయక్, మండల కోఆర్డినేటర్లు మామిడి శ్రీనివాస్, బాలాజీ గార్లపాటి స్వర్ణ, నల్లపు శ్రీను, మామిడి నవీన్, రైతులు లక్ష్మీ నరసయ్య, అరవింద్ వెంకన్న, సర్వయ్య, కృష్ణయ్య, సతీష్, సందీప్, మధు, సైదులు, నాగభూషణం, వీరభద్రయ్య, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ తీర్మానం చేయడం పట్ల హర్షనీయం



**తుంగతుర్తి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న కొత్త పార్లమెంట్ భవనానికి భారత రాజ్యాంగ నిర్మాత సంఘ సంస్కర్త ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేయడం హర్షనీయమని టిఆర్ఎస్ పార్టీ నాయకులు తడకమళ్ళ రవికుమార్ అన్నారు. మంగళవారం నాడు తుంగతుర్తి మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొత్త పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని తెలంగాణ ప్రభుత్వం ఏకగ్రీవ తీర్మానం చేయడం చరిత్ర ఆత్మక నిర్ణయం అని తెలంగాణ ప్రభుత్వం ఎంత నిబద్ధతతో చిత్తశుద్ధితో అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదిస్తుందో అంతే నిబద్దతతో చిత్తశుద్ధితో కేంద్ర ప్రభుత్వం కూడా ఆలోచన చేసి నూతన పార్లమెంట్ భవనానికి బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టి ఆ మహనీయునికి అంకితం చేయాలని కోరారు. ఈ మేరకు టిఆర్ఎస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొంకురి జలంధర్ , ఇరుగు సురేష్ , బొంకూరి సురేష్, తడకమల్ల సురేష్ , కొండగడుపుల వెంకటేష్ , తడకమల్ల నరేష్ , బొంకూరి రంజిత్ , కొండగడుపుల శ్రీకాంత్,మరికంటి అశోక్, బొంకూరి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు

## పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి

**కొత్తపల్లి శివకుమార్ సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా జిల్లా కన్వీనర్**

**సూర్యాపేట, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**



నిలువ నీడ లేని నిరుపేదలకు ఇళ్ళ స్థలాలు కేటాయించాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ ప్రజాపందా ఆధ్వర్యంలో మంగళవారం చివ్వేముల మండల డిప్యూటీ ఎమ్మార్వో కువినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎం.ఎల్.ప్రజా ప్రజాపంథా జిల్లా కన్వీనర్ కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని నాలుగు సార్లు జిల్లా కలెక్టర్‌ను కలిసి పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశామనీ, మంత్రి జగదీష్ రెడ్డి 2018 ఎన్నికల్లో పేదలకు ఇళ్ళ స్థలాలు , డబుల్ బెడ్ రూం ఇస్తామని మాట ఇచ్చారని కానీఇంత వరకు ఏలాంటి స్పందన లేదన్నారు. రెండుసార్లు కుడకుడ లోని సర్వేనెంబర్ 126 లో గుడిసెలు వేయడం జరిగిందనీ పోలీసు లు, రెవిన్యూ, మున్సిపాలిటీ వారు గుడిసెలు తీసేసి అక్రమ కేసులు బనాయించారనీ తెలిపారు. అదే ప్రభుత్వ భూమిలో అనేకమంది అధికార పార్టీ నాయకులు డబ్బున్న వాళ్ల వేస్తే పట్టించుకోవటం లేదనీ, నిలువ నీడలేని నిరుపేదలు ఇళ్లల్లో పని చేస్తూ, సుతారి పని, కూలి పని చేస్తూ ఇంటి కిరాయిలు కట్టలేక నివాస స్థలం కోసం గుడిసెలేస్తే వాటిని కూల్చడం న్యాయం కాదని అన్నారు. ఈనెల 5 న పార్టీ ఆధ్వర్యంలో నిరుపేదలతో కలిసి గుడిసెలు వేయటం జరిగిందనీ, అక్కడికి ఎమ్మార్వో పోలీసులు ,మున్సిపాలిటీ వారు వచ్చి గుడిసెలు వేసిన వారి వివరాలు ఇవ్వమన్నారనీ డిప్యూటీ తాసిల్దారు ను కలిసి ఎమ్మార్వో కార్యాలయంలో ఇవ్వడం జరిగిందనీ తెలిపారు. దీనిపై ఎమ్మార్వో తక్షణమే స్పందించి సోషియో ఎకానమిక్ సర్వే జరిపి అర్హులైన ప్రతి ఒక్కరికి 126 గజాల ఇళ్ల స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర నాయకులు ఎర్ర అఖిల్ జిల్లా, నాయకులు సూరం రేణుక, ఐఎఫ్టియు జిల్లా కన్వీనర్ రామోజీ, సురేష్,రవి తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ ఫైరర్ మెడల్ పొందిన ఆలేరు ఎన్సిసి విద్యార్థి

**ఆలేరు టౌన్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**



ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎన్సిసి విద్యార్థి పేరపు మనోజ్ కుమార్ బెస్ట్ ఫైరర్ మెడల్ పొందారు. 6వ తేదీ నుండి 13వ తేదీ వరకు వరంగల్ లోని పోలీస్ ట్రైనింగ్ కళాశాలలో, 10వ ఎన్సిసి బెటాలియాన్ ఆద్వ ర్యంలో జరుగుచున్న కంబైన్డ్ అన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ ముగింపు కార్యక్రమంలో మెడల్‌ను అందుకున్నాడు. వెపన్ ట్రైనింగ్ మరియు ఫైరింగ్ శిక్షణ లో అత్యుత్తమ ప్రతిభ కనబరచి మొదటి స్థానాన్ని పొంది, నాలుగవ తెలంగాణ స్పెషల్ పోలీస్ బెటాలియన్ డిప్యూటీ డైరెక్టర్ నారాయణరెడ్డి, వరంగల్ ఎన్సిసి పదవ తెలంగాణ బెటాలియన్ నూతన కమాండింగ్ అధికారి కల్నల్ ఏఎన్ ఖండూరి చేతులమీదుగా మెడల్‌ను పొందాడు. ఈ కార్యక్రమంలో పోలీస్ శిక్షణ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎ శ్రీనివాస్, వరంగల్ ఎన్సిసి పదవ తెలంగాణ బెటాలియన్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎం.కె.ఆర్ జగతప్, క్యాంప్ అడ్జటెంట్ కెప్టెన్ పి సతీష్ కుమార్, కెప్టెన్ సదానందం, ఆలేరు ఎన్సిసి అధికారి దూడల వెంకటేష్ ఎన్సిసి అధికారులు జితేందర్ కుమార్, జి. రాజయ్య, జె. ప్రవీణ్ కుమార్ ఆర్మీ కారులు సుబేదార్ మేజర్ సుహాస్ కదం, బిహెచ్ఎం గౌస్, సందీప్ జాదవ్ సీనియర్ అసిస్టెంట్ కుమారస్వామి, సుధామణి, సతీష్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కుర్రారం చెరువును సందర్శించిన సిపిఐ బృందం

**రాజాపేట సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**

ప్రమాద స్థితిలో ఉన్న కుర్రారం చెరువును మంగళవారం సిపిఐ మండల శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం ఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శి నంద మల్లేశం బృందం సందర్శించారు. చెరువు అలుగు ప్రమాద స్థితిలో ఉన్నప్పటికీ స్పందించకపోవడంతో రైతులు ప్రజలు నష్టపోయే ఆ పరిస్థితులు ఉన్నాయని తక్షణమే గ్రామ సర్పంచ్ చొరవ తీసుకొని అధికారులు అయినా ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లాలని తక్షణమే ఈ సమస్య ఒక పరిష్కారం పెట్టాలని సిపిఐ పార్టీ రాజాపేట మండల కార్యదర్శి చిగుర్ల లింగం మరియు నంద మల్లేశం సిపిఐ పార్టీ సభ్యులైన జొన్న నర్సింహులు నందా ఐలయ్య రాగుల వీరయ్య రాగుల నవీన్ జూకంటి సాయిలు గజం కర్ణాకర్ బూర్జ కృష్ణ వీరందరూ కలిసి చెరువును పరిశీలించి దానిపై గల సమస్యల గురించి చర్చించడం జరిగింది. కురారం చెరువు తెగిపోతే ఆ కట్ట కింద ఉన్న వెంకటాపురం గ్రామ ప్రజలు కూడా వారి పంట పొలాలకు వారి ఊరికి నష్టం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. కావున తక్షణమే దీనిపై అధికారులు స్పందించి తగు చర్య తీసుకోవాలని కమ్యూనిస్టు పార్టీ తరపున కోరడం జరిగింది.

## మండలం కోసం అన్ని వర్గాల నుంచి పెరుగుతున్న మద్దతు

**రాజాపేట సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**



రఘునాథపురం మండలంగా ప్రకటించాలని కోరుతూ 35 వ రోజు మంగళవారం కొనసాగుతున్నరిలే దీక్షలు, మం డలం ఏర్పాటు లక్షంగా 1990-91 విద్యార్థులు, ఆ బ్యాచ్ విద్యార్థి ప్రస్తుత రాజపేట జెడ్పిటిసి చామకూర. గోపాల్ , కానుగంటి శ్రీనివాస్ రెడ్డి , కలకుంట్ల కొమురయ్య , మిట్ట శ్రీనివాస్, జంపాల ప్రకాశం,, తమ్ముడి నరసింహులు, రామిండ్ల బాలరాజు ,ఎలిగేటి శ్రీనివాస్, బల్ల ఉమేష్, కటకం తిరుపతి, మహేశ్వరం శ్రీనివాస్ పాల్గొని సంగిభావం తెలిపారు. మండలం ఏర్పాటు లక్షంగా పాల్గొన్న అన్ని గ్రామాల అఖిల పక్ష నాయకులు రోజురోజుకు అన్ని వర్గాల నుండి మద్దతు పెరుగుతుండడంతో తొందరలోనే తమ న్యాయమైన కోర్కె పరిష్కారం కాగలదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎస్ఎస్సి 19991 బ్యాచ్ వారు జెడ్పిటిసి గోపాల్, కలకుంట్ల కొమురయ్య, కానుగంటి శ్రీనివాస్ రెడ్డి, జంపాల ప్రకాష్, ఉమ్మడి నర్సింలు, రామిండ్ల బాలరాజు, బల్ల ఉమేష్, మహేశ్వరం, శ్రీను, కటికం తిరుపతి, తందిల రాజు, బూరెల మల్లేశం, మిట్ట శ్రీను, కొంగరి సాయిరాం, పుట్టపర్తిని రవి కొన్ని శ్రీను లున్నారు. జేఏసీ వారికి పూలమాలలు వేసి దీక్షకు ఆహ్వానించారు. తమకు మద్దతు తెలుపుతున్న సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 12 గ్రామాల వాసులు జేఏసీ బృందం పాల్గొన్నారు.

## పుష్కరిణి సమీపంలోని గండి చెరువులో పడి యువకుడు మృతి

**యాదగిరిగుట్ట, సెప్టెంబరు13,( ప్రభాతవార్త):**





యాదగిరిగుట్టపుష్కరిణి సమీపంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానము ఆధీనంలోని గండి చెరువులో మంగళవారం యువకుడు గల్లంతు అయ్యాడు. గత కొన్ని రోజులుగా కొం డ కింద గల స్వామి వారి విష్ణు పుష్కరిణిలో నిర్మాణం పనులు జరుగుతు న్నందున భక్తు లను విష్ణు పుష్కరి ణి లో స్నానం చేయడానికి దేవస్థా నము అధికారులు అనుమతిం చలేదు. దీంతో భక్తులు గండి చెరువులో స్నానం చేస్తున్నారు. ఈ క్రమం లో యువకుడు స్నా నం చేస్తుండగా గల్లంతయ్యాడు. విషయం తెలు సుకున్న ఫైర్ సిబ్బంది గాలింపు చర్యలు చేప ట్టారు. గల్లంతైన యువకుడు గలింపులో శవమై లభించాడు. గల్లంతైన యువకుడు సికింద్రా బాద్ అల్వాల్ కు చెందిన 19సంవత్సరాల బువ నేశ్వర్ గా గుర్తించారు. యువకుడి బంధు వుల రోదనలతో ఆప్రాంత మంతా రోదనలతో విషాదం చోటుచేసుకుంది.

## మరమ్మతులు చేయకపోతే కోట్లలో నష్టం

**రాజపేట సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:** గత కొన్ని రోజులుగా కురుస్తున్న వానలతో అతిపెద్ద దైన కురారం చెరువు ఆలుగు పరిస్థితి భయానకంగా ఉండడంతో రైతులు, ప్రజలు ఆరు గ్రామాల నివాసితులు ఆందోళన చెందుతుండగా ఆలస్యంగా మంగళవారం రోజు ఐబీ అధికారులు స్పందించారు. చెరువు వద్దకు వెళ్లి పరిస్థితులను పరిశీలించారు. ఈ సమయాన రైతులు ప్రజలు అధికారులను మరమ్మత్తులు చేయాలని వేడుకున్నారు. లక్షల రూపాయలు వెచ్చించి మరమ్మతులు చేపట్టకపోతే విలువైన నీరు వృధాగా పోవడంతోపాటు కోట్లలో ఆస్తి నష్టం వస్తుందని వారు ఐబీ అధికారులకు తెలిపారు. పంటలు, చెరువుల చేపలు, ఇతర నష్టాలు జరుగుతాయని వారు వివరించారు. నిధులు లేవని అధికారులు తెలిపినట్లు రైతులు బాధతో తెలిపారు. పరిస్థితుల ను బట్టి రైతులు దేవునిపై భారం వేశారు .

**డాక్యుమెంటు పోయినవి**

చేరిపల్లి పర్వతాలు సన్ ఆఫ్ శ్రీరాములు గ్రా.,. మం.,. నల్లగొండ జిల్లా, దేవరకొండ కి చెందిన సర్వే నెం, 684/2 బ్లాక్ నెంబర్ (20), ఇంటి నెం: 20-432/3 , 1824/1985 డాక్యుమెంట్ నెంబర్ గల ఒరిజినల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ బస్సులో ప్రయాణిస్తుండగా పోయినవి. దొరికిన వారు సంప్రదించగలరు, 9848435433

**డాక్యుమెంటు పోయినది**

మోటకొండూర్ మండల పరిధిలోని కాటపల్లి గ్రామానికి చెందిన నమాల.దయానందక్‌కు సంబంధించిన 360 గజాలు, సర్వే నెంబర్ 396, డాక్యుమెంట్ నెంబర్.179/1982 సంబంధించిన డాక్యుమెంట్ ఉప్పల్ నుండి కాటపల్లికి బస్సులో వస్తుండగా పోయినది ఎవరికైనా దొరికినచో సెల్ : 9848923249,9949488802 నెంబర్లను సంప్రదించగలరు.